ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానం

మోతిమాత జాతరకు రావాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేశుసింగ్ రాథోడ్

జహీరాబాద్, జనవరి 6 : జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలోని గిరిజనుల ఆరాధ్య దైవమైన మరిగమ్మ మోతీమాత జాతరకు రావాలంటూ ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రిని ఆహ్వానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేశు సింగ్ రాథోడ్ కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 12,13 తేదీల్లో మరిగమ్మ మోతిమా త జాతరను నిర్వహిస్తున్నామన్నారు. మొగుడంపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, కమిటీ ఉపాధ్యక్షుడు నారాయణ జాదవ్, నాయకులు గోపాల్, బానోత్, రామ్‌శెట్టి, గిరిజన నాయకులు శంకర్ నాయక్, చంద్రశేఖర్, దేవిదాస్ జాదవ్, లక్ష్మణ్, స్వామి, చందర్ పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నేతలు

శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

రామచంద్రాపురం, జనవరి 6 : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును ఆర్సీపురం బీఆర్ఎస్ నేతలు కృష్ణకాంత్, గోవింద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డిని వారు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బేకు యాదయ్య తదితరులు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 6 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని కాశీంపూర్‌కు చెందిన నర్సింహారెడ్డికి రూ. 60 వేలు, హుగ్గేలికి చెందిన ఈరన్నకు రూ.22 వేలు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు. జహీరాబాద్ మండలాధ్యక్షు డు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ మశ్చేందర్, నాయకులు అమీత్ కుమార్, రాములు, అనంతదం, శంకర్, ఖాసీం పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌కు బానిసకావొద్దు

గుమ్మడిదల, జనవరి 6 : మాదకద్రవ్యాల మత్తులో యువత జీవితం చిత్తుకావొద్దు.. మండల యువజన సంఘాల నాయకులు డ్రగ్స్‌ను బానిసకావొద్దని కళాజాత నిర్వహించి, జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సోమవారం మండలంలోని బొంతపల్లిలో మండల యువజన సంఘాల నాయకులు మంద భాస్కర్‌రెడ్డి, వీఎం. ఎల్లయ్య, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి డ్రగ్స్‌మాయలో పడొద్దని బొంతపల్లి కమన్ నుంచి డాక్టర్ బీఆర్,అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఉమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత మద్యం, మాదకద్రవ్యాల మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. నేటి యువత నవభార నిర్మాతలుగా ఎదగాలని సూచించారు. అనంతరం యువజన నాయకులు మందభాస్కర్‌రెడ్డి, వీఎం, ఎల్లయ్య మాట్లాడుతూ పారిశ్రామికవాడలో యువత గంజా యి, డ్రగ్స్ వంటి మత్తుకు బానిసలు కావడం వల్ల యువత పెడదారిన పడుతుందన్నారు. కార్యక్రమంలో సుదర్శన్, పాండు, రమేశ్, యాదగిరి, కృష్ణ, భిక్షపతిరెడ్డి, ప్రసాద్, రవి, విష్ణువర్ధన్, మైస య్య, శ్రీకాం త్, ఈశ్వర్, ఏడుకొండలు, దాసు,శంకర్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి రైతు పశు సంపదను పెంచాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఖానాపూర్ కేలో మేలు జాతి పాడి దూడకు మందు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, జనవరి 6 : పశువుల సంపద మానవ మనుగడతో ముడిపడి ఉందని అందుకే ప్రతి రైతు పశువులను సమృద్ధిగా పెంపకం చేపట్టాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రైతులను కోరారు. సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్ కేలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాల వినియో గం అధికమైందని దానికి తగ్గట్టుగా పాల ఉత్పత్తి జరగడం లేదన్నారు. పల్లెల్లో పశు సంపద పై రైతులు మొగ్గు చూపకపోవడంతో నాణ్యమైన పాలు దొరకడం లేదన్నారు. పాడి పశువులతో కలిగే ప్రయోజనాలను పశువైద్యాధికారులు అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి గీత, గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి, జగదీశ్, ఓఎస్ నారాయణ, గోపా ల మిత్రలు సంతో శ్, శ్రీనివాస్, సాయిలు, మల్లేశం, సాయిలు, రైతులు పాల్గొన్నారు.

కుటుంబ తగదాలతో దంపతులు ఆత్మహత్య

సందీప్ ,కీర్తి (ఫైల్)

అమీన్‌పూర్ జనవరి 6 : కుటుంబ తగాదాలతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన అమీన్‌పూర్ పట్టణంలోని బంధం కొమ్ములో చోటుచేసుకుంది. అమీన్‌పూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం.. బంధం కొమ్ముల శ్రీరామ్ హిల్స్ లో ఉండే జంగిలి సందీప్ (36)కు ఆరేండ్ల కింద మంచిర్యాలకు చెందిన కీర్తి (34)తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తరచూ ఇద్దరి మధ్య గొడవ జరగడంతో ఆదివారం సాయంత్రం కీర్తి ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లోకి వచ్చి చూసిన సందీప్ ఆమె చనిపోయిందని నిర్ధారించుకొని అతను కూడా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంచిర్యాల్‌లో ఉండే ప్రభాకర్ రావు విషయం తెలుసుకొని సోమవారం ఉదయం వచ్చి చూడగా, ఇంట్లో అల్లుడు సందీప్, కూతురు కీర్తి మృతి చెంది ఉన్నారు. ఈ విషయం అమీన్‌పూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట పీఏసీఎస్ చైర్మన్ అరిగె రమేశ్ సోదరుడు సంబ వెంకటేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. -మెదక్ , జనవరి 6

రైతుల కోసం పోరాడుతాం..

వట్‌పల్లి, జనవరి 6 : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసపూరిత ప్రభుత్వం అని మరోమారు రుజువైందని మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శివాజీ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అదేశానుసారం వట్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అందని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ రైతులకు న్యాయం చేసే వరకు రైతులకు అండగా పోరుడుతామన్నారు. బీఆర్ఎస్ నాయకులు బుద్దిరెడ్డి, మధు, అప్పారావు, ప్రకాశ్, సత్తర్, మల్లారెడ్డి, వీరారెడ్డి, కిషన్, వీరన్న స్వామి, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో నిరసన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు

కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ నేతల అరెస్టు

రామచంద్రాపురం, జనవరి 6 : మాజీ మంత్రి కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అర్ధరాత్రి నుంచే బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేయగా, ఆయన ముఖ్య అనుచరుడు, బీఆర్ఎస్వీ ప్రధానకార్యదర్శి మేకల విద్యాసాగర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై ఇన్‌స్పెక్టర్ రవీందర్ వారిని విడిచిపెట్టారు.

హరితహారం మొక్కలకు రక్షణ కరువు

అగ్నికి అహుతైన మర్వేళ్లి గ్రామ శివారులో రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు

వట్‌పల్లి, జనవరి 6 : మండల కేంద్రంలోని మర్వేళ్లి గ్రామ శివారులో హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణే లేకుండా పోయింది. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలిగించాలని మండల అధికారుల గ్రామ సేవకులకు అదేశించగా, గ్రామ సేవకులు అతితెలివి వినియోగించి రోడ్డుకు ఇరువైపులా మంటలు పెట్టారు. దాంతో పిచ్చి మొక్కలతో పాటు ప్రభుత్వం నాటిన మొక్కలు సైతం అగ్నికి ఆహూతై పోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి నిర్లక్ష్య పనులు జరగకుండా చూసుకోవాలన్నారు.

చలి తీవ్రతతో ప్రజల ఇక్కట్లు

చలిమంట కాచుకుంటున్న ప్రజలు

జహీరాబాద్, జనవరి 6 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజవర్గంలో చలి తీవ్రతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సోమవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోని కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోనే మండల కేంద్రమైన కోహీర్‌లో 8,1, జహీరాబాద్ మండలంలోని అల్గోల్‌లో 9. 2, సత్వార్‌లో 10.8, మల్చేల్మాలో 10.9, మొగుడంపల్లిలో 10.8, ఝరాసంగంలో 11.4, దిగ్వాల్‌లో11.7, న్యాల్‌కల్‌లో 12.3, జహీరాబాద్‌లో 13.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు చలిమంటలు ఏర్పాటు చేసుకొని చలి తీవ్రతను తట్టుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

మట్టి అక్రమరవాణాపై చర్యలు తీసుకుంటాం..

తహసీల్దార్ కిరణ్మయి కారుకు రక్షణగా

గుమ్మడిదల, జనవరి 6 : మండల కేంద్రంలో ధనార్జనే లక్ష్యంగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని తహసీల్దార్ గంగాభవానీ హెచ్చరించారు. సోమవారం 'నమస్తే తెలంగాణ'లో కొండలను తవ్వేస్తున్నారు.. అనే కథనంపై మండల తహసీల్దార్ గంగాభవానీ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో అక్రమ మట్టిని రాత్రి వేళలో జాతీయ రహదారిపై టిప్పర్ల సాయంతో తరలిస్తున్న విషయాన్ని 'నమస్తే తెలంగాణ' ద్వారా తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. దీనిపై స్పందిస్తూ మట్టితవ్వకాలు నిర్వహించిన రహస్యంగా మట్టి ని తరలించిన వారిపై కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇక నుంచి రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ చేయిస్తామని తెలిపారు. రాత్రి వేళలో రెవెన్యూ అధికారులు కూడా వెంటనే స్పందిస్తారని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు చేస్తే జేసీబీ, హిటాచీలను, టిప్పర్లకు జరిమానా విధించి తిరిగి రోడ్లుపై నడవకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనికి కారకులైన వారిపై క్రిమినల్ కేసు లు నమోదు చేస్తామన్నారు. ఇక నుంచి ఎవరైనా మట్టి తవ్వకాలు చేస్తే చట్టప్రకారం అనుమతులు పొందాలని సూచించారు.

న్యాయం చేయాలని నిరసన

మన్సూర్‌పూర్‌లో ఫ్లకార్డుతో నిరసన తెలుపుతున్న నాగరాజు

నారాయణఖేడ్, జనవరి 6 : తన ఇంటి వద్ద కబ్జా చేసిన స్థలాన్ని తిరిగి తనకు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మన్సూర్‌పూర్‌కు చెందిన నాగరాజు సోమవారం గ్రామంలోని వీధి మధ్యలో ఫ్లకార్డుతో బైఠాయించి నిరసన తెలిపారు. 60 ఏండ్ల కింద గ్రామానికి చెందిన 15 మందికి ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో ఇంటి వెనుక భాగంలో పశువుల కొట్టాల కోసం స్థలాలు వదులుకొని ముందు భాగంలో ఇండ్లు నిర్మించుకున్నామన్నారు. సదరు వ్యక్తి కబ్జా చేసిన స్థలాలను తిరిగి తమకు ఇప్పించి న్యాయం చేసే వరకు నిరసన తెలుపుతానని నాగరాజు స్పష్టం చేశారు.

మందు బాబులకు అడ్డగా ఐబీ..

ఐబీ అద్దాలు ధ్వంసం.. పట్టించుకొని అధికారులు

బుధేరా విశ్రాంతి భవనం అద్దాలు పగుల గొట్టిన దుండగులు

మునిపల్లి, జనవరి 6 : మండల పరిధిలోని బుధేరా చౌరస్తాలో పోలీస్ స్టేషన్‌కు కూత వేట దూరంలో ఉన్న ప్రభుత్వ విశ్రాంతి భవనానికి రక్షణ కరువైంది. దీంతో విశ్రాంతి భవనం మందు బాబులకు అడ్డగా మారింది. నిత్యం రాత్రి వేళలో మందు బాబులు విశ్రాంతి భవనం ఎదుట కూర్చొని మద్యం సేవిస్తూ, మద్యం సిసాలను పగుల గొడుతున్నారు. ప్రభుత్వ విశ్రాంతి భవనం అద్దాలు ధ్వంసం చేస్తున్నారు. విశ్రాంతి భవనం అద్దాలు పగులగొట్టడంతో దుండగులు విశ్రాంతి భవనంలోకి దూరి దొంగతనానికి పాల్పడే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి విశ్రాంతి భవనం వద్ద మద్యం సేవించి అద్దాలు పగులగొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థనికులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

అందోల్, జనవరి 6 : కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఓబీసీ మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం జోగిపేటలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రె స్ అమలుకాని హామీలిచ్చిందని ఇప్పుడూ ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడంలేదన్నారు. నాయకులు ఆంజనేయులు, వినోద్ తదితరులు ఉన్నారు.

మోరీలు శుభ్రం

మునిపల్లిలో మోరీలు శుభ్రం చేస్తున్న సిబ్బంది

మునిపల్లి, జనవరి 6 : సమస్యల వలయంలో పల్లెలు అనే కథనం సోమవారం 'నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనానికి మండల కేంద్రమైన మునిపల్లితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సంబంధిత అధికారులు స్పందించి చెత్తతో నిండిన మోరీలను శుభ్రం చేసే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు గ్రామాల్లో నిండిన మోరీలను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. దీంతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో వచ్చిన కథనంతో గ్రామాల్లో పలు సమస్యలు పరిష్కరం అవ్వడంతో స్థానికులు 'నమస్తే తెలంగాణ' పత్రికకు అభినందనలు తెలిపారు.

వైభవంగా స్వామి వారి రథయాత్ర

రథయాత్రలో కళాకారులు విన్యాసాలు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 6: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీవారి రథయాత్ర స్థానిక పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి కలెక్టరేట్, ఐబీ, కొత్త, పాత బస్టాండుల మీదుగా శ్రీవైకుంఠపురం వరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. మహిళా భక్తుల కోలాటాలు, మహిళల డప్పు వాయిద్యాలతో నృత్యాలు అలరించాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

రేపు టీఆర్ఎస్ఎం రాష్ట్ర సమావేశం

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పటాన్‌చెరు, జనవరి 6:తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం పటాన్‌చెరులో ఈ నెల 8న రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నది. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని ఎస్‌వీఆర్ గార్డెన్‌లో టీఆర్ఎస్ ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్, రాష్ట్ర కార్యదర్శి ఎన్. రమేశ్‌రావు, రాష్ట్ర ట్రెజరర్ పీ రాఘవేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో విలియం జెమ్స్, ప్రభాకర్‌రెడ్డి, సాయితేజ, ఉమా మహేశ్వర్‌రావు, ముహమ్మద్ ఇస్తియాఖ్ గుల్షన్, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కోమటి రెడ్డి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్సు.. బైక్ ఢీ

డ్రైవర్ అప్రమత్తత తో తప్పిన పెను ప్రమాదం

పుల్కల్, జనవరి 6 : ఎదురెదురుగా వస్తున్న ఓ ప్రైవేటు విద్యాసంస్థ(ఎంఎన్ఆర్)కు చెందిన బస్సు, ద్విచక్ర వాహనం సోమవారం మండల పరిధిలోని ముదిమాణిక్యం చౌరాస్తా సమీపంలో ఢీ కొన్నాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఎంఎన్ఆర్ స్కూల్ బస్సు సుమారు 30 మంది విద్యార్థులతో సంగారెడ్డి వైపు నుంచి పుల్కల్ గ్రామానికి వస్తుండగా, ముదిమాణిక్యం చౌ రాస్తా దాటగానే మిన్సూర్ తండాకు చెందిన ప్రకాశ్ ద్విచక్ర వాహనం పై పుల్కల్‌కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అతివేగంగా, అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడుపుతు ముదిమాణిక్యం చౌరాస్తా సమీపంలో ఢీ కొట్టాడు. ఎదురుగా వస్తున్న బస్సును ఢీ కొట్టే సమయంలో ఎంఎన్ఆర్ బస్సు డ్రైవర్ ఆంజనేయులు అప్రమత్తతతో బస్సును రోడ్డు కిం దకు దించాడు. అప్పటికే ప్రకాశ్ అతి వేగంగా వచ్చి బస్సును ఢీ కొట్టి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కింద పడి పోయాడన్నారు. తీవ్ర గాయాలైన ప్రకాశ్‌ను సంగారెడ్డి ప్రభు త్వ దవాఖానకు తరలించారు. ఎంఎన్ఆర్ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.విద్యార్థులకు ఏమి జరగక పోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత తోనే పెను ప్రమాదం తప్పిందని ఎంఎన్ఆర్ బస్సు డ్రైవర్ ఆంజనేయులును విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

సీఐటీయూతోనే కార్మికుల సంక్షేమం

జహీరాబాద్, జనవరి 6 : సీఐటీయూతోనే కార్మికుల సంక్షేమం సాధ్యమవుతుందని జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు బీరం మల్లేశం అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణ సమీపంలోని అల్ఫా కంపెనీలో ఏర్పాటు చేసిన కార్మిక సంఘం ఎన్నికల గేట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు మెరుగైనా ఒప్పదం వేతనంతో పాటు క్యాంటీన్, వైద్య సదుపాయం, రిటర్స్‌మెంట్ బెనిఫిట్స్ తదితర వాటిని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో సీఐటీయూ అభ్యర్థిని గెలిపించాలని కార్మికులను కోరారు. నాయకులు జిల్లా కార్యదర్శి సాయిలు, క్లస్టర్ కన్వీనర్ మహిపాల్, నాయకులు రాజిరెడ్డి, వంశీ, నారాయణ, సందీప్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కార్గో పర్యావేక్షణ అధికారి ఇసాక్‌బిన్ మొహ్మద్

జహీరాబాద్, జనవరి 6: ఆర్టీసీ కార్గో పార్సిల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్, మహబూబ్‌నగర్ రీజియన్ కార్గో పర్యావేక్షణ అధికారి ఇసాక్ బిన్ మొహ్మద్ అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆర్టీసీ కార్గో సేవ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ చార్జీలతో గంటల వ్యవధిలో ఇంటి వద్దకు పార్సిల్‌లను అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ ఆర్టీసీ కార్గో పార్సిల్ సేవను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఉస్మాన్‌నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న మహిళలు

రామచంద్రాపురం,జనవరి 6 : తెల్లాపూర్ మున్సిపాలిటీ ఉస్మాన్‌నగర్ సిల్వర్‌నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో కౌన్సిలర్ చిట్టి ఉమేశ్వర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో అపార్ట్‌మెంట్ వాసులు ఉత్సాహంగా పాల్గొని రంగుల ముగ్గులు వేయడంలో మహిళలు పోటీపడ్డారు. ముగ్గుల పోటీ ల్లో విజేతలకు కౌన్సిలర్ చిట్టిఉమేశ్వర్ బహుమతుల ప్రదానం చేశారు.

పరామర్శ..

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, జనవరి 6 : నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్‌దర్ గ్రామానికి చెందిన గడ్డ మీది సత్యాగౌడ్ మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అడివప్ప, రాజు, మోహన్‌సాగర్, విఠల్‌గౌడ్, నాగాగౌడ్, మల్లేశం, అనిల్‌గౌడ్ ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

కోహీర్, జనవరి 6 : ఇండ్ల మంజూరు కోసం చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని గృహ నిర్మాణశాఖ జిల్లా పీడీ చలపతిరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కోహీర్ పట్టణంలో అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను పీడీ పరిశీలించారు. ఆయన వెం ట ఎంపీవో వినోద్ కుమార్, ఏఈ మాధవరెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హత్నూర, జనవరి 6 : హత్నూర మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు హత్నూర తహసీల్దార్ ఫర్హీన్ షేక్ తెలిపారు. ఉ. 11గంటలకు లబ్ధిదారులు హాజరుకావాలని సూచించారు.

బృందావన్‌కాలనీ.. విఘ్నేశ్వరకాలనీగా మార్పు

పటాన్‌చెరు/అమీన్‌పూర్, జనవరి 6 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నరేంద్రనగర్ వార్డు నెంబర్ 1లోని సీతా లేఔట్‌లో వెలసిన బృందావన్ కాలనీ/రాఘవేంద్రకాలనీ పేరును విఘ్నేశ్వర కాలనీగా మార్చారు. సోమవారం కాలనీపేరు మార్పు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని విఘ్నేశ్వరకాలనీ బోర్డుకు పూజలు చేసి నామకరణం చేశారు. సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి సహకారం

బొల్లారం జనవరి 6: చదువుకున్న పాఠశాలకు సహకారం అందించాలని ఓ పూర్వ విద్యార్థి విద్యార్థులకు కబడ్డీ కిట్లు అందించారు. జిన్నారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల 2008-09 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి ఆర్. వంశీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు జెర్సీలు, కబడ్డీ వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ పూర్వ విద్యార్థి సహకారాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

గుమ్మడిదల, జనవరి 6 : స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంఘాల నాయకులు తెలిపారు. స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద మైత్రి ఫౌండేషన్ ఏబీవీపీ సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ కుమార్ సభ్యులు నవీనసాగర్, శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర మీడియా కో -కన్వీనర్ ఉదయ్ సాగ ర్, మణికంఠ, శివ, మ